ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -250 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 13 జులై 2025

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన

మీడియాతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



2లో

## ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ భారత్ చిత్రపటాన్ని బహూకరించిన మాధవ్

చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడమంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లేనన్న తెలంగాణ బీజేపీ



2లో

## కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...

### కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!

మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థిని

తమ హాస్టల్ కు వస్తే కౌన్సెలింగ్ ఇస్తానన్న విద్యార్థి

కూల్ డ్రింకులో మత్తుమందు..

స్పృహ కోల్పోయిన విద్యార్థినిపై అత్యాచారం

నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు



2లో

## చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ఇదే ఛాన్స్

నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్




**హైదరాబాద్,జూలై 12 ఆంధ్రప్రగతి :** న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు మిగతాది 2లో...

# మరోసారి ఢిల్లీకి..!


## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

కేంద్రమంత్రులతో భేటీలు

రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ

ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

**అమరావతి,జూలై 12 ఆంధ్రప్రగతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, మిగతాది 2లో...



## 'స్వచ్ఛసర్వేక్షణ్' అవార్డులు...

- విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు
- ఈ ఏడాది అవార్డులు ప్రకటించిన కేంద్రం
- విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి,
- రాజమండ్రి నగరాలకు అవార్డులు
- పరిశుభ్రత అంశంలో అవార్డులు



2లో

## టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

వీరిపై విచారణ

కొనసాగుతోందన్న ఆనం

నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి

టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



2లో

## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

మరోమారు హాజరవుతానంటూ సమాచారం

**అమరావతి,జూలై 12 ఆంధ్రప్రగతి :** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు- మిగతాది 2లో...



## సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతాం

వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన



2లో

## నిరసనలు తెలిపినా అక్రమ కేసులు

రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోందన్న జగన్

20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్

సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు

**అమరావతి,జూలై 12 ఆంధ్రప్రగతి :** కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. మిగతాది 2లో...



## మాజీమంత్రి పేర్ని నాని వ్యాఖ్యల దుమారం

రప్పా రప్పా నరుకుతాననడం కాదు

కనుసైగలతోనే పని అయిపోయావాల్సందే

కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు



2లో

# చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ–లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ– తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

--------

# టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

## టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



తిరుమల,,**జూలై 12 ఆంధ్రప్రగతి :** టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు– మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

# మాజీమంత్రి పేర్ని నాని వ్యాఖ్యల దుమారం

## రప్పా రప్పా నరుకాతననడం కాదు
## కనుసైగలతోనే పని అయిపోయావాల్సందే
## కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు



గుడివాడ,అమరావతి,**జూలై 12 ఆంధ్రప్రగతి :** రప్పా రప్పా అని నరుకుతామని అరవడం కాదని, కనుసైగతోనే పని అయి పోవాలంటూ వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కృష్ణాజిల్లాలో వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనం అధికారంలోకి వచ్చాక.. ఇప్పుడు తప్పులు చేసిన వాళ్లను నరికేద్దామంటూ కార్యకర్తల్ని రెచ్చగొట్టారు. కూటమి నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటామంటూ పరోక్షంగా హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నానిపై కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీ–డీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీ–డీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం కార్యక్రమాల్లో మాజీ మంత్రి పేర్ని నాని (ఊ÷ు ఃషుస ।స కశ) వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'లోకేష్ రెడ్ బుక్ అంటే.. మీరు రప్పా రప్పా అంటు–న్నారు.. ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలే తప్ప.. రప్పా రప్పా అని అనటం కాదు.. అంటూ కార్యకర్తలకు సూచించారు. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరోసారి ఢిల్లీకి..!

(మొదటి పేజీ తరువాయి)

సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.

జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.



# కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...
## కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!
### నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్–కలకత్తా (ఐఐఎం–కలకత్తా) విద్యార్థినిపై అదే విద్యాసంస్థకు చెందిన ఓ విద్యార్థి అత్యాచారం చేశాడు. బాయ్స్ హాస్టల్ లో అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు హరిదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయగా, దాని ఆధారంగా నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మానసిక సమస్యలు ఎదుర్కొంటోంది. అయితే, మానసిక సమస్యలకు కౌన్సెలింగ్ ఇస్తానని ఆ యువకుడు సదరు బాధితురాలిని తమ హాస్టల్‌కు ఆహ్వానించాడు. అక్కడ ఆమెకు మత్తు కలిపిన పానీయం ఇవ్వడంతో ఆమె స్పృహ కోల్పోయింది. స్పృహలోకి వచ్చిన తర్వాత తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు గుర్తించింది. ఈ విషయం బయటపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిందితుడు బెదిరించినట్లు కూడా ఆమె ఆరోపించారు. నిందితుడైన విద్యార్థిని శుక్రవారం రాత్రే అదుపులోకి తీసుకుని, శనివారం లాంఛనంగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవలే కోల్‌కతాలోని ఓ లా కాలేజీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన తర్వాత ఈ సంఘటన వెలుగులోకి రావడం గమనార్హం.

# సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

(మొదటి పేజీ తరువాయి)

విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు
## మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

విశాఖపట్టణం **జూలై 12 ఆంధ్రప్రగతి :** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు–, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్–లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు–, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

# ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

**,జూలై 12 ఆంధ్రప్రగతి :**

ఇటీవల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఇచ్చిన అఖండ్ భారత్ చిత్రపటంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఈరోజు కౌంటర్ ట్వీట్ చేసింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ్ భారత్ చిత్రపటాన్ని మాధవ్ బహూకరించారు. ఈ చర్యతో 'ఎక్స్' వేదికగా జరుగుతున్న విమర్శలకు తెలంగాణ బీజేపీ గట్టిగా బదులిచ్చింది.అఖండ భారతావని యొక్క అమోఘమైన చరిత్రను తెలియజేసే చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడం అనేది కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంటుందని తెలంగాణ బీజేపీ తన ట్వీట్‌లో పేర్కొంది.మాధవ్ ఈరోజు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా రామచంద్రరావును కలిసి అభినందనలు తెలియజేశారని, భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఒక చిత్రపటాన్ని అందజేసి తమ ఆప్యాయతను, సోదర భావాన్ని, తెలంగాణ పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని ఆ పార్టీ తెలిపింది."తెలుగు ఐక్యతపై రాజకీయ గీతలు గీసేవారు చరిత్ర ముందు లొంగిపోక తప్పదు" అంటూ మాధవ్ తన ట్వీట్‌ను ప్రారంభించారు. ఓట్ల కోసం ఫోటోల్లో గీతలు గీసి, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య బంధాన్ని చీల్చే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఆయన విమర్శించారు."నేను ఒక జాతీయవాదిని. ఒక గర్వించదగిన తెలుగువాడిని. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో, శాసనాల్లో చురుకుగా పనిచేశాను. తెలంగాణ పట్ల, ఆ గొప్ప సంస్కృతి పట్ల నాకు ఉన్న ప్రేమ, గౌరవం రాజకీయ విమర్శలకు అతీతం. రజాకార్లను పొగిడే, నిజాం వారసుల ముందు తల వంచిన వారికి, తెలంగాణ ప్రజల హృదయాలలో ప్రతిఫలించే సంస్కృతి, జాతీయత, సమానత్వం అనే విలువలు ఎప్పటికీ అర్థం కావు. నాకు సోదర తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమను, గౌరవాన్ని ఎవరూ తగ్గించలేరు, మార్చలేరు" అని ఆయన స్పష్టం చేశారు.

# 'స్వచ్ఛసర్వేక్షణ్' అవార్డులు...

అమరావతి,**జూలై 12 ఆంధ్రప్రగతి :**

ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతాం

అమరావతి,**జూలై 12 ఆంధ్రప్రగతి :**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు."కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులన రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# నిరసనలు తెలిపినా అక్రమ కేసులు


(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..!

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.

**-ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం.-స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం.**




**ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగుణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వుషన్ కల్పించాలని నిర్ణయించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఎ)ను సవరించాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ టీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభుత్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర్ణయించింది.

**బిఫ రిజర్వేషన్ల పెంపుతో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం.**

బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగనున్నది. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లకు మించ రాదు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, ఎస్సీలకు 17 శాతం, 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, బీసీలకు 37 స్థానాలను కేటాయించారు. గ్రామ పంచాయతీలు 263 ఉండగా, 70 పంచాయతీల సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించారు. తక్కువ స్థానాలు కేటాయించడంతో విధి లేని పరిస్థితుల్లో ఆసక్తి గల బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. బీసీలకు ఎంపీటీసీ స్థానాలను 37 కేటాయించినప్పటికీ, 76 స్థానాల్లో, సర్పంచ్ స్థానాలను 70 కేటాయించినప్పటికీ 144 స్థానాల్లో గెలుపొందారు. ప్రస్తుతం 42 శాతం ప్రకారం చూస్తే 13 జడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు 5 నుంచి 6 స్థానాల వరకు, ఎంపీటీసీ స్థానాలు 57, సర్పంచ్ స్థానాలు 110 వరకు కేటాయించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 70 శాతం వరకు పోతే, మిగతా 30 శాతం సీట్లను జనరల్‌కు కేటాయించనున్నారు. వాటిలో కూడా బీసీలు పోటీ చేసి తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయి.

# ఏపీ కేబినెట్ ప్రక్షాళన జరిగితే

## మంత్రుల్లో ఎవరెవరిపై వేటు పడొచ్చు.?




**ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:** ఏపీలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై పలు సర్వేలు వెలువడ్డాయి. ఇందులో దాదాపు 40-50 మంది ఎమ్మెల్యేలు తిరిగి గెలవడం కష్టమనే అంచనాలు వచ్చాయి. అలాగే మంత్రుల పనితీరుపైనా ఇందులో ప్రత్యేక ప్రస్తావనలు వచ్చాయి. పలువురు మంత్రులు సైతం ఈ సర్వేల్లో రెడ్ జోన్ లో కనిపించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన కేబినెట్ భేటీలో మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు ఎన్నడూ లేనంతగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంచనాలకు తగినట్లుగా పనిచేయని మంత్రులపై వేటు తప్పదనే సంకేతాల్ని సీఎం చంద్రబాబు తాజాగా జరిగిన కేబినెట్ భేటీలోనే ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ ప్రక్షాళనకు చంద్రబాబు సిద్ధమవుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎలాగో జనసేన నుంచి ఎమ్మెల్సీ అయిన నాగబాబును కేబినెట్లోకి తీసుకుంటామని చెప్పి ఆరునెలలైంది. ఇప్పటికీ ఆయన మంత్రి పదవి కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. దీంతో నాగబాబుతో పాటు పలువురిని తీసుకుని కొందరిని సాగనంపేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ఈ లెక్కన కేబినెట్ ప్రక్షాళన జరిగితే మంత్రుల్లో ఎవరెవరిపై వేటు పడొచ్చు లేదా శాఖల్లో కోత పడొచ్చు, మార్పులు, చేర్పులు జరగొచ్చనే దానిపై టీడీపీకి సన్నిహితంగా ఉంటాడని పేరున్న ప్రముఖ సర్వేయర్ ప్రవీణ్ పుల్లట తన అంచనాల్ని వెల్లడించారు. ఇందులో ఆయన నిర్మొహమాటంగా కేబినెట్ మంత్రుల పేర్లను సైతం ప్రస్తావించారు. ఆయా మంత్రులపై వేటు లేదా మార్పులు చేర్పులు జరగొచ్చని ప్రవీణ్ చేసిన ట్వీట్ ఆయా మంత్రులతో పాటు ఎమ్మెల్యేల్లోనూ, ఆశావహుల్లోనూ తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

# యేసు కృప మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 12:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని యేసు కృప మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే పనిలో పడ్డారు. రానున్న రోజుల్లో ఏసుప్రభుని ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరక్షరాస్తులైన గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా ఈ ఉచిత వైద్య సేవలో కంటి పరీక్షలు కంటికి సంబంధించిన వైద్యాన్ని డాక్టర్ పాబ్బతి విజయ మోహన్ అందించారు.డాక్టర్ గడ్డం మనోజ్ కుమార్.చెవి ముక్కు సమస్యలపై వైద్య నిపుణులు డాక్టర్ రత్నాకర్ రోగులను పరీక్షించి సరైన చికిత్స అందించారు. రాయమాల్పురం గ్రామీణ ప్రాంత ప్రజలు కులమత భేదము లేకుండా అందరు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా యేసు కృపా మినిస్ట్రీస్ ట్రస్ట్ చైర్మన్ అందనం ఏసన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అవసరమైన వారికి కళ్ళజోడు మరియు చెవిటి మిషన్ అందిస్తామని తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కూడా ఉచితంగా చేయిస్తామని చెప్పడం విశేషం.

## న్యాయ సింహం...ప్రజా సేవ సింహం ల

# చిరునవ్వులో అంతర్యం ఏమిటో.?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 12:** న్యాయవాది వృత్తిలో ఎందరో పేదలకు న్యాయం చేస్తూ సింహంలా నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్న తాతిరెడ్డి తులసిరెడ్డి...అన్నా అంటూ ఎవరైనా వచ్చి ఆదుకోవాలని చెప్పిన మరుక్షణమే భరోసా కల్పిస్తున్న పేదల పాలిట సింహ రాజు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఇద్దరు కలిచి చిందిస్తున్న చిరు నవ్వు ఇదెందబ్బా అంటూ చర్చించుకోవడం విశేషం.నంద్యాల పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో దైవ భక్తి అధికంగా ఉన్న ఆ ఇద్దరు కులమతాలకు అతీతంగా మేమున్నాం అంటూ అర్ధరాత్రి ఫోన్ చేసిన పలికే యువ సింహాలు.రాబోయే సంస్థాగత ఎన్నికల్లో నమ్ముకున్న కార్యకర్తలను గెలిపించుకోవాలనా...సేవా కార్యక్రమాల పై మాట్లాడుతున్నారా...అభ్యర్థుల ఎన్నికల్లో తమ వంతు సహకారంతో పదవులు పొందారనా సరదాగా నవ్వుతూ చర్చించుకోవడం దీనికి సంకేతము అర్థం కానీ పరిస్థితి.నిన్న తెలుగుదేశం యువనాయకుడు ఎం.ఎం.డి.ఫిరోజ్ తో నేడు సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి తో అభిరుచి మధు చర్చించడం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.మా వద్ద స్నేహబంధమే కానీ ఇలాంటి కార్యక్రమాల్లో రాజకీయ చర్చ లేదని చెప్పకనే చెపుతున్నట్లు అయింది.

# డెంగ్యూ వ్యాధి పై అవగాహన అవసరం.

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**జూలై మాసం లో డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా.**


పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 12:** డెంగ్యూ గురించి అవగాహన కలిగించడానికి, వ్యాధి నివారణ చర్యలతో డెంగ్యూ వ్యాధిని నిర్మూలించవచ్చని ప్రజలలో అవగాహన పెంచడానికి జూలై నెలలో డెంగ్యూ నివారణ దినోత్సవం జరుపుతున్నారని సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

డెంగ్యూ వ్యాధి దోమలతో వస్తుందనే విషయం తెలిసిందే. ఈ దోమను టైగర్ దోమ అని కూడా అంటారు.ఈ దోమలు పగటిపూటే కుడుతాయి.

దోమలు కుట్టకుండ చూసుకోవటం వల్ల విషజ్వరాలు రాకుండ చూసుకోవచ్చునని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. తీసుకోవలసిన జాగ్రత్తలుడెంగ్యూ వ్యాధి రాకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. దోమ కాటు చాలా ప్రమాదకరమైంది. దోమ కాటు వల్ల డెంగ్యూ కాకుండ మలేరియ ,మెదడువాపు, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపిస్తాయి. వాటిని తరిమికొట్టాలంటే పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యం. విషజ్వరాలనుండి కాపాడుకోవాలంటే దోమల నివారణకు ప్రజలందరు భాగస్వాములు కావాలి. అప్పుడే విషజ్వరాల నుండి కాపాడుకోగలమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి సూచించారు.

**దోమల నివారణకు కొన్ని జాగ్రత్తలు:-**

నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. కాబట్టి నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటీలేటర్లకు నెట్ అమర్చుకోవాలి. దోమలు ఉన్నాయనుకున్నపుడు క్రిమి సంహారక మందులు చల్లాలి. దోమ తెరలను ఉపయోగించాలి.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మొక్కల కుండీలు, పూల కుండీలలో నీళ్లు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తు ఉండాలి. వాటిలో నీళు తీయడంలో అశ్రద్ధ చేస్తే ఆ నీటిలో దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూత పెట్టుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# కొలిమిగుండ్ల మండలం చింతలాయ పల్లి గ్రామంలో రాత్రి బస,పల్లె నిద్ర, కార్యక్రమం ఏర్పాటు.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 12:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి ప్రమోద్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొలిమిగుండ్ల మండలం చింతలాయ పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కొలిమిగుండ్ల ఎస్సై ఎం .గోపాల్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు, సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత APK ఫైల్ పై ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు.

రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు.గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వక్ఫ్ బోర్డు భూములలో పేద ముస్లింలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

**ఆంధ్రప్రగతి నంద్యాల జులై 12:**

నంద్యాల పట్టణంలో అధికార పార్టీ నాయకుల మధ్య వివాదాస్పదమైన బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న సర్వేనెంబర్ 2183 సర్వేనెంబర్2 179 లోని వక్ఫ్ బోర్డ్ భూములను అరులైన నిరుపేద ముస్లింలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూముని శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు. సిపిఐ నాయకులు %ం%.హబీబ్ బేగ్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ పి. సుశీలమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో గత నెల రోజులుగా అధికార నాయకుల మధ్య వివాదాస్పదమైన వక్ఫ్ బోర్డు భూమిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల సమితి ఆధ్వర్యంలో 2010లో పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 2179.2183. 4 ఎకరాలలో అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాల కై భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకోవడం జరిగిందని ముత్తవలి రజాక్ మియా సిపిఐ నాయకుల పైన కేసు నమోదు



చేయడం జరిగిందని 6 సంవత్సరములుగా కోర్టులు చుట్టూ తిరగడం తో అప్పటి నంద్యాల శాసనసభ్యులు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శిల్ప మోహన్ రెడ్డి ఆ ప్రాంతంలోనే నిరుపేద ముస్లిం లకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డు భూములు బడా పారిశ్రామివేతలకు కట్టె పెట్టెనందుకు అధికారికంగా కుట్ర చేస్తుందని నంద్యాల పట్టణంలో వందల ఎకరాలు భూములు అన్యాయక్రాంతమైనవక్ఫ్ బోర్డు భూములు రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీ మేరకు నిరుపేద ముస్లింల అందరికీ ఒక బోర్డు భూములలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత 2010 నుండి సిపిఐ పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉన్నామని వక్ఫ్ బోర్డు అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారని స్థానిక న్యాయశాఖ మైనార్టీ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫరూక్ అర్హులైన నిరుపేదల ముస్లింలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ ఇన్సాఫ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం ప్రజలతో తిరిగి భూ పోరాటా లు నిర్వహించి వక్ఫ్ బోర్డు భూములలో గుడిసెలు వేస్తామని పై నాయకులు ప్రభుత్వ అధికారులను.వక్ఫ్ బోర్డు అధికారులను హెచ్చరించారు.

# విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 12:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సెలవులు అన్ని రంగాలకు వర్తింపచేయడం జరిగింది. అదే విధంగానే విద్యారంగానికి కూడా ప్రభుత్వ సెలవులు ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు అయినా గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీలు కి ఇవ్వడం జరుగుతుంది. కానీ ప్రభుత్వం ఇచ్చిన సెలవులను లెక్కచేయకుండా ఇష్టరాజ్యంగా నంద్యాల జిల్లాలో కానీ నంద్యాల పట్టణంలో కొన్ని ప్రైవేటు కళాశాలలు ప్రైవేట్ స్కూల్స్ క్లాసులు నిర్వహించి ఆ క్లాసులకు ప్రైవేట్ టీచర్లు రావలసిందిగా ఒత్తిడికి గురి చేస్తున్నారు. ప్రభుత్వ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ అన్నారు. అదే విధంగానే కొంతమంది ప్రవేట్ టీచర్లు సార్ ప్రభుత్వ ప్రకటించిన సెలవుల్లో అన్నిటికి సెలవులు ఇస్తున్నారు. కానీ మా ప్రైవేట్ కళాశాలలో స్కూళ్లలో క్లాసులు ఈరోజు ఉంటాయి. మీరు తప్పనిసరిగా రావాలి అని అంటున్నారు. సెలవులు వచ్చేది అప్పుడప్పుడు సెలవులు వచ్చినప్పుడు కుటుంబంతో పిల్లలతో ఉండాలని ఎవరైనా భావిస్తారు. కానీ అటువంటి భాగ్యం మా ప్రవేట్ టీచర్లకు లేదు క్లాసులకు రాకపోతే మిమ్మల్ని తీసివేస్తాము అని మేనేజ్మెంట్ అంటుంది. ప్రభుత్వ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే ఒకవైపు మాకు మానసిక ఒత్తిడి ఉంటుంది. పిల్లలకు ఒత్తిడి పెరుగుతుంది అని ఆవేదన వ్యక్తపరిచారు అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలు లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా సెలవుల పూట క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలు స్కూల్ పై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి చర్యలు తీసుకోవాలని నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కమిటీగా కోరుతున్నామని నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. లేని పక్షాన ప్రైవేట్ టీచర్లను విద్యార్థులను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి నాగన్న, హరీష్, సంజయ్ పాల్గొన్నారు.

# నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషి.

### దక్షిణ మధ్య రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ ఎ. వెంకట రంగయ్య.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 12:**



నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషి చేస్తున్నారని దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ ఎ. వెంకట రంగయ్య అన్నారు.శనివారం నంద్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్ తో వెంకట రంగయ్య సమావేశమై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.నంద్యాల రైల్వే స్టేషన్ లో సమస్యల గురించి తెలుసుకున్నారు. డబలింగ్ పనులు, స్టేషన్ లో డ్రింకింగ్ వాటర్ గురించి, స్టాల్ లలో రేట్లు, లిఫ్ట్, నూతన ట్రైన్ ల ఏర్పాటు రేణిగుంట / తిరుపతి కి మధ్యాహ్న సమయం లో ప్యాసింజర్ / ఇంటర్సిటీ గురించి , నంద్యాల నుంచి గుంతకల్ కి డే టైమ్ లో ప్యాసింజర్ / ఇంటర్సిటీ ట్రైన్ ఏర్పాటు గురించి, కరోనా టైమ్ లో రద్దు చేయబడిన ప్యాసింజర్ ట్రైన్ ల గురించి, గుంటూరు బినంద్యాల బి తిరుపతి ట్రైన్ కు కోయిలకుంట్ల లో స్టాప్ గురించి,బేతంచర్ల స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ ట్రైన్ ల స్టాప్ గురించి,గుంటూరు బి ఔరంగాబాద్ (17253/17254) ట్రైన్ కు పాణ్యం, బుగ్గనిపల్లె, మల్కాపురం లలో స్టాప్ ఏర్పాటు, నంద్యాల రైల్వే స్టేషన్ లో కొత్త రాతి నంది విగ్రహం ఏర్పాటు, గాజులపల్లి రైల్వే స్టేషన్ పేరులో మహానంది అని పేరు వచ్చేలాగా ( గాజులపల్లిబి మహానంది రోడ్ ) ఏర్పాటు గురించి, కొత్త రైల్వే జోన్ ( విశాఖ) శ్రీధర్ గురించి చర్చించారు, ఉన్నత అధికారులు దృష్టికి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 12:**



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన 12వ తేదీ అర్ధరాత్రి నుండి సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అర్థం చేసుకొని కార్మికులకు సహకరించాలని కోరారు ప్రజలకు నీరు అందకపోవడం వీధిలైట్లు వెలగకపోవడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యమే దానికి ప్రజా ప్రతినిధులు, కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,కే మహమ్మద్ గౌస్ లతోపాటు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, మరి కొంతమంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆప్కాస్ ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పినారని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు పట్టణమంతా ప్రజలకు మంచినీరును విడుదల చేయడంలోనూ విద్యుత్ అంతరాయం కలగకుండా చేయడంలోనూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అటువంటి కార్మికులకు కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసము తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని సమస్తరం నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేశామని, ఇప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# రైతులకు అన్యాయం చేస్తున్న గోల్డ్ మైనింగ్ వారి పై చెర్యలు తీసుకోవాలి.

### కేంద్రగనులు భారీ పరిశ్రమలశాఖ మంత్రి నీ కలసిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా జూలై 12:**



కర్నూలు జిల్లా తుగ్గలి మండలం లో జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్ వారు జొన్నగిరి, బొల్లవానిపల్లె, పగిడిరాయి గ్రామాల రైతులను నట్టేట ముంచారు. అని, రైతులకు మాయమాటలు చెప్పి వారి పిల్లలకు ఉద్యోగం ఉపాధి అవకాశం కల్పిస్తాము అని చెప్పి రైతులకు తక్కువ ధర కు భూములు కొనుగోలు చేసి ఇప్పుడు మొహం చేటేస్తున్నా కంపిని యాజమాన్యం పై చెర్యలు తీసుకోవాలి అనికేంద్ర మంత్రి వర్యులు భూపతి రాజు శ్రీ నివాస వర్మ నుఅనంతపురం జిల్లా గుంతకల్ లో కలసి వినతిపత్రం ఇచ్చి, అక్కడి రైతులు ఎదుర్కొనే సమస్య వివరించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్ రెడ్డి,ముక్యంగా మైనింగ్ పరిసర ప్రాతాలలో ఉన్న పళ్ళు తోటలకు భూగర్బ జలాలు కలుషితం అయి అక్కడ ఉన్న చెట్లు చనిపోయాయి. పంటలు రావడం లేదు అని వెంటనే రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి అని మంత్రి కి విన్నవించారు.

# క్షేత్ర స్థాయిలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల తనిఖీ చేపట్టాలి.

### ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి.

### డిఇఓ కు రాయలసీమ విద్యార్థి సంఘాల జెసి నాయకుల వినతి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 12:**




ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘాల జెఏసి నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పగడాల ఆనంద్ బాబు, ఎద్దుపెంట అంజి, బాలక్రిష్ణ వాల్మీకి, ఎం హరి క్రిష్ణ, కిరణ్ కుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ గారిని కోరారు. స్థానిక కర్నూలు నగరంలోని డిఈఓ కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిఈఓను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ – 2009 నిబంధనలను అనుగుణంగా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో 25% ఉచిత విద్య అమలులో నిర్లక్ష్యం వహించిన మండల విద్యా శాఖ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల జెఏసి నేతలు కోరారు. కర్నూలు, కల్లూరు మండలాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, అనుమతులు లేని పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సినటు వంటి మండల విద్యాశాఖ అధికారులు అనుమతులు లేని పాఠశాల వివరాలు మా దృష్టికి రాలేదని చెబుతున్నారని, కల్లూరు మండల పరిధిలో 6 పాఠశాలలు, కర్నూలు మండల పరిధిలో 4 పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నరని, అలాగే మరి కొన్ని పాఠశాలలు కేవలం 1 నుండి 7 తరగతులు వరకు మాత్రమే అనుమతులు తీసుకొని 10వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నారని డిఇఓ గారికి ఫిర్యాదు చేశారు. ప్రవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా జీఓ నెంబర్: 1, 99 లను ఉల్లంఘిస్తూ ఒలంపియాడ్, టెక్నో, మేడి ఎయిమ్స్ పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలను అంగళ్లుగా మారుస్తూ నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్, బెల్ట్, టై, స్పోర్ట్స్ డ్రస్సులు, బూట్లు, వాటర్ బాటిల్ తో సహా విక్రయిస్తున్నారని, గాలి వెలుతురు లేనటువంటి ఇరుకు గదులలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, పాఠశాలల్లో కనీసం సురక్షితమైన త్రాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని, విద్యార్థులు ఆడుకోవడానికి సరైన క్రీడా మైదానం అందుబాటులో లేవని, వేల రూపాయలు ఫీజులు దండు కుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు టీచర్ల నియామకంలో పూర్తి స్థాయి నిర్లక్ష్యం చేస్తూ, అర్హత లేని వారి చేత విద్యా బోధన చేయిస్తున్నారని, చాలా ప్రైవేట్ స్కూల్స్ ఫైర్ అనుమతులు, రెన్యువల్స్ లేకుండానే నిర్వహిస్తున్నారని, విద్యార్థుల ట్రాన్స్పోర్ట్ కోసం పాత బస్సులు( కాలం చెల్లిన బస్సులు), ఫిట్ నెస్ లేని బస్సులు వినియోగించడం వల్ల ఉమ్మడి జిల్లాలో నిత్యం స్కూలు బస్సుల ప్రమాదాలు జరిగి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని డిఇఓ గారికి వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలల తనిఖీ చేపట్టాలని, నిబంధన విరుద్ధంగా ఉన్నటువంటి పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలి ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 12:**




పట్టణంలోని ఆర్ఎస్ పి కార్యాలయంలో ముఖ్యుల సమావేశం వేయడం జరిగింది. కావున నంద్యాల మండలం నంద్యాల టౌన్ లో ప్రభుత్వ భూములు అనేక సర్వే నెంబర్లు ఉన్నాయి వాటినన్ని రాజకీయ నాయకుల చేతిలో భూకద్యాలకు గా మారుతున్నాయి. అని ఆర్ఎస్పి పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి అప్పుపోగు సుబ్బరాయుడు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్థానిక నూనెపల్లి ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నంద్యాల టౌను నంద్యాల మండలంలో అనేక సర్వే నెంబర్లలో రాజకీయ నాయకుల చేతులలో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని ప్రభుత్వం అధికారులు ఏమాత్రం పట్టించుకోక వారికే ఆన్లైన్ లెక్కించడం జరిగింది ఇప్పటికైనా నంద్యాల టౌన్ లో అనేక ఇ ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని ఎంతోమంది ఇండ్లు బాడుగకు తీసుకొని బాడిగ కట్టలేక చాలా నిరుపేదలు ఉన్నారని వారిని ఏమాత్రం పట్టించుకోలేదని ఎన్ని ప్రభుత్వాలు మారినా రెవిన్యూ అధికారులు వారికే వర్తస్తు పలుకుతూ నిరుపేదలైన గుడిసెలను వేసుకున్న వాటిని మాత్రమే అధికారులు తొలగిస్తారు తప్ప రాజకీయ నాయకుల జోలికి పోరు అని ఆర్ఎస్ పి జిల్లా కార్యదర్శి అప్పో సుబ్బరాయుడు తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య నాయకులు మనోహర్ రంగడు బాలుడు అమర్నాథ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పోరాడుతామని ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు పార్టీ పేదలకు పంచుతామని వారు తెలిపారు.

# జిల్లాలో రైతులందరికీ సాగునీరు అందిస్తాం.!




## సీజనల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు నీటిని వృధా చేయరాదు.

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు రాష్ట్ర న్యాయ, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.

## రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 12:**
నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునూరు అందించి రైతుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందనిరాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియురాష్ట్ర న్యాయ, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆధ్వర్యంలో(ఖరీఫ్: 2025-26), జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎండి ఫరూక్ లు మాట్లాడుతూ... ఖరీఫ్, 2025-26, సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునీరు అందించి వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఏదైతే ఈ సీజన్ కు ఇవ్వవలసిన నీరు కేసీ కెనాల్, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగా ప్రాజెక్టుల ద్వారా మిగతా ప్రాంతాలలో ఎక్కడెక్కడ నీరు వదలాలి అనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు... రైతులు సూచనల మేరకు ఈరోజు అర్ధరాత్రి నుంచి ఎస్ఆర్బిసి, కెసి కెనాల్, తెలుగు గంగా మిగతా ప్రాజెక్టులన్నింటికీ నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న రైతులందరూ ఉన్న నీటిని వృధా చేయకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి వచ్చే రబి సీజన్ వరకు నీరు ఉండే విధంగా రైతులు అవసరమైన పంటలను సాగు చేయాలన్నారు.

జిల్లాలో ప్రతి ఒక్కరు వరి సాగు చేయడం వల్ల



భవిష్యత్తులో సమస్యలు వస్తున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు సీజనల్ పంటలపై దృష్టి పెట్టాలన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే పార్టీ అన్నారు. భగవంతుని దయవల్ల 20 రోజులు ముందుగానే నీటిని విడుదల చేయడం జరుగుతుందని గత 15 సంవత్సరాల నుంచి ఎప్పుడు ఇలా జరగలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందస్తు ఆలోచన వల్ల రైతులకు నీరు వదిలే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నేడు ఐఎ బి సమావేశంలో ముఖ్యంగా వాటర్ యూజర్ అసోసియేషన్ సభ్యులు కొత్తగా వచ్చిన తర్వాత వారి పర్యవేక్షణలోనే నీటికి సంబంధించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉండే రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రతి రైతు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారని ఇలాంటి మంచి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో రాయలసీమ ప్రాంతానికి పుష్కలంగా నీరు తెప్పించింది ఎన్టీ రామారావు, తర్వాత చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ... నీటిపారుదలశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు సంబంధించిన నీటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నంద్యాల జిల్లాలో ఏఐబి సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతులు తెలియజేసిన సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.... ఆళ్లగడ్డ కేసీ కెనాల్ కాలువ మీద శిల్ప వెంచర్ వేసి ఇరిగేషన్ ల్యాండ్ ను దుర్వినియోగం చేయడం జరిగిందని వెంచర్ వేసిన వారిపై ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో లస్కర్ల సిబ్బంది కొరత వల్ల రైతులకు సక్రమంగా నీరు అందించలేకపోతున్నామని లస్కర్ల పోస్టులను భర్తీ చేసి సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ఇరిగేషన్ అధికారులు రైతులతో సోదర భావంతో మెలిగి రైతులకు సంబంధించిన నీటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల సాగు నీటి సంఘాల నాయకులు, రైతులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










## నూతన రోడ్లు, డ్రైన్లు నిర్మించి శాశ్వత పరిష్కారం కల్పించిన మంత్రి ఫరూక్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 12:** నంద్యాల మండలంలోని పోలూరు మరియు బిల్లాలపురం గ్రామాలలో ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైన్ల సమస్యలను గుర్తించి, రాష్ట్ర మంత్రి ఫరూక్ తాను గెలుపొందిన మొదటి సంవత్సరంలోనే స్పందించి అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. ఆయన చొరవతో గ్రామంలోని వివిధ వీధుల్లో రూ. 06 లక్షల నిధులతో సీసీ రోడ్లు, పోలూరులో 35 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ డ్రైన్లు నిర్మించబడి, నాణ్యమైన మౌలిక వసతులు కల్పించబడ్డాయి. ఈ అభివృద్ధిపై గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల ఆత్మహత్యలను అరికట్టాలి.

### ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలి.

### కే .ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 12:** నంద్యాల లోని నరసింహయ్య భవన్లో జరిగిన ప్రెస్ మీట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ లు మాట్లాడుతూ నిన్నటి దినం నంద్యాల జిల్లాలో రుద్రవరం. బండి ఆత్మకూరు మండలాల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతాంగ ఆత్మహత్యలు తీవ్రస్థాయిలో పెరిగిపోతున్నాయని పంటల పండించుటకు అవసరమైన పెట్టుబడులు తారాస్థాయికి పెరిగిపోయాయని, దిగుబడి మాత్రం తగ్గిపోతున్నాయని, అరకొర పండిన పంటలకు మద్దతు ధరలు లభించిన అందువల్ల ఐతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ అనుకూల విధానాలు అనుసరించడం వల్ల కార్పొరేట్ల ఆస్తులు పెరుగుతున్నాయి రైతులు రోజురోజుకు దివాళిస్తున్న పరిస్థితి. మరోవైపు రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం లోని అన్ని ప్రాజెక్టులు నీళ్లు సమృద్ధిగా ఉన్నా కూడా పాలకులు సకాలంలో కాలువలకు వదలక పోవడం వల్ల మెట్టపైర్లు జిల్లాలో ఎండిపోతున్నాయని, ఖరీఫ్ కు అవసరమైన ఎరువులు ప్రధానంగా యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారులు చెపుతున్న రైతుల మాత్రం అధికారులు సొసైటీలో సీట్లు ప్రదక్షిణలు చేసే పరిస్థితి ఉన్నది. నంద్యాల కర్నూలు జిల్లాలో పొగాకు రైతాంగం రోడ్లపై కొచ్చి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోదు నమ్మించి పంట సాగు చేయించినటువంటి పొగాకు కంపెనీలు పొగాకు కొనుగోలు చేయు పొగాకు రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి జిల్లాలో ఉంది. కావున జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఖరీఫ్ సీజన్ కు అవసరమైన అన్ని రకాల ఎరువులను రైతాంగానికి రైతు సేవ కేంద్రాల ద్వారా వెంటనే పంపిణీ చేయాలని, పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా నాయకులు సురేష్ పాల్గొన్నారు.

## ఆ రేంజ్ అక్రమాలకు పెట్టింది పేరు..

# అడ్డుకట్ట వేసేది ఎవరు.

**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 12:**
ఆరేంజ్ లో అక్రమాలకు పెట్టింది పేరు. దానిని అడ్డుకట్ట వేసేది ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారినట్టు సమాచారం. మహానంది సిరివెళ్ల మండలాల సరిహద్దులు చలమ రేంజి పరిధిలోనికి వస్తాయి. అటవీ ప్రాంతం ప్రధాన రహదారికి సమీపాన ఉండడంతో కొందరు అక్రమార్కులు అటవీ శాఖలోని కొందరి సహాయ సహకారాలతో అటవీ సంపద కొంతకాలం నుంచి కొల్ల కొడుతున్నట్లు తెలుస్తుంది. గత ఒకటి రెండు రోజుల క్రితం కొందరు అడవి ప్రాంతంలోనికి ప్రవేశించి అటవీ సంపద అయిన సండ్రా మరియు నగరి రకానికి చెందిన వృక్షాలను నరికి కొన్ని చోట్ల నిలువ చేసి తమకు అనుకూలమైన సమయంలో గుట్టు చంపుడు కాకుండా రవాణా చేస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. సంద్ర రకం వృక్షం




ఎర్రచందనం వృక్షాన్ని పోలి ఉండటంతో పాటు నగరి వృక్షం గంధపు వృక్షం రకాన్ని పోలి ఉండడంతో వీటిపై అక్రమార్కుల కన్ను పడిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న చిన్న దుంగలుగా గా విడగొట్టి ఎర్రచందనం ,గంధపు దుంగల పేరుతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. అటవీ శాఖలో అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నది ఎవరు ,ఆ రేంజ్ లోనే అక్రమార్కులు చెలరేగిపోవడంతో పాటు వారి కనుసన్నలు దాటి వారి అనుచరులు తప్ప ఇ త ం ు ల ు అటవీప్రాంతంలోనికిప్రవేశించలేరని అలా దిక్కరించి ప్రవేశిస్తే అటవీ శాఖలోని ఒకరిద్దరికి సమాచారం ఇచ్చి వెంటనే చర్యలు తీసుకునే విధంగా చేస్తారని ప్రచారం. వెదురు, మరియు ఇతర కలప తో పాటు వన్య మృగాల మాంసాన్ని రవాణా చేయడం, విక్రయించడంలో వారికి సాటి ఎవరూ రారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని రోజుల కిందట వన్య మృగాలను వేటాడి వాటి చర్మాన్ని బహిరంగంగానే అటవీ ప్రాంతంలో వదిలేసి వెళ్లారని తెలిసింది. ఇది తీవ్ర చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. ఇంతకు ఆ చలమ రేంజ్ లో ఏమి జరుగుతున్నా బయటికి పొక్కకుండా జాగ్రత్తలు పడుతున్న తెలుస్తుంది.

## కేసి కెనాల్ తెలుగు గంగ కాలువలకు నీటిని విడుదల చేస్తున్నాం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 12:** నంద్యాల పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,ఈరోజు రాత్రి 12 గంటలకు కేసీ కెనాల్ మరియు తెలుగు గంగ కాలువకు నీటిని విడుదల చేస్తున్నట్టు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ రైతుల సమస్యల గురించి. చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని గత ఏడాది రైతులకు నీరు అందక చాలా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అలా కాకుండా ప్రతి ఒక్క రైతుకు నీరు అందాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులకు తెలియజేశారు.రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన జొన్నలకు డబ్బులు పడేలాగా చూడాలని మొన్న శ్రీశైలం కు వచ్చినప్పుడు మంత్రిగారితో మాట్లాడడం జరిగింది. మళ్లీ ఈరోజు కూడా ఈ సమావేశంలో తెలియజేయడం




జరుగుతుంది. రైతులు ఎవరు ఇబ్బంది పడకుండా త్వరగా వారి అకౌంట్లో డబ్బులు వేసే లాగా చూడాలని. కలెక్టర్ కి తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,కేసీ కెనాల్ పై ఆళ్లగడ్డలో శిల్పా వెంచర్ నిర్మించిన వారిపై. కేసీ కెనాల్ అధికారులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,నేను ఎన్నోసార్లు శిల్పా వెంచర్ పై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని. శిల్పా వెంచర్లో మోసపోయి ఇల్లు కట్టుకున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని అలాగే శిల్పా వెంచర్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలెక్టర్ కి తెలియజేశారు.

ఆళ్లగడ్డ తాలూకా లోని అగ్రికల్చర్ మరియు కేసీ కెనాల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోను రైతులందరికీ ఏ పంట వేస్తే గిట్టుబాటు ధర వస్తుందో అని ఆ పంటలేవేసేలాగా చూసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ.

## అతివేగం అత్యంత ప్రమాదకరం.

## ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి.

**ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జులై 12:** ప్రతి శనివారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్న కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ మరియు నంద్యాల జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలతో నంద్యాల ,ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు డిఎస్పి వార్లు నాయకత్వంలో వారి వారి సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి.

**ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ముఖ్యమైన చర్యలు :**

1.సిరివెళ్ళ సీఐ హైవేపై ప్రయాణించే వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, అలాగే ప్రయాణ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 2. అల్లగడ్డ రూరల్ ఎస్సై అహోబిలం బైపాస్ వద్ద ప్రయాణికులకు హెల్మెట్ అవసరం, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై సూచనలు అందించారు. 3. చాగలమర్రి ఎస్సై స్థానిక విద్యార్థులకు హెల్మెట్ ధరించడం, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, అలాగే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపినపుడు తీసుకునే చట్టపరమైన చర్యలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. 4. రుద్రవరం ఎస్సై %-% గ్రామస్తులకు



హైవేపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదకరం అనే విషయంపై అవగాహన కల్పించారు. 5.బండిఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈర్నపాడు గ్రామం నందు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ క్రైమ్ నేరాలు,మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.

6.కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్ గారి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున్ రెడ్డి, రమణయ్య వారి సిబ్బందికి సహాయంతో వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు ,ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్లపై అవగాహన కల్పించడం జరిగింది. 7. ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మరియు వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్



ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణ కేంద్రంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ ,మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన పై అవగాహనతో పాటు సైబర్ క్రైమ్, ఫోక్సో కేసులపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం, మరియు ప్రయాణ సమయంలో పాటించవలసిన భద్రతా జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది.

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని ప్రత్యేక హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.

# కుందూరు మోహన్ రెడ్డి ఏ పార్టీలో చేరడం లేదు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జులై 12:** మండల పరిధిలోని గుంపరమానుదిన్నె గ్రామానికి చెందిన టిడిపి నేత కుందూరు మోహన్ రెడ్డి ఎంపీటీసీ పదవికి మరియు నీటి సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. అయితే సోషల్ మీడియాలో వైసీపీ లో జాయిన్ అవుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం నిజం లేదని వెళ్లాల్సిన అవసరం కూడా లేదని కుందూరు మోహన్ రెడ్డి అభిమానులు బంధుమిత్రులు పేర్కొన్నారు.కుందూరు మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడిచేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని గ్రామంలోని శ్రేయోభిలాషులు తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌పై ప్రకాశ్ రాజు అక్కసు

## మండిపడ్డ జనేసన నాయకులు

**అమరావతి,జూలై 12 ఆంధ్రప్రగతి :** హిందీ నేర్చుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పై నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి విరుచుకుపడ్డారు జస్ట్ ఆస్కింగ్ ద్వారా ఈ స్థాయిలో అమ్మకమా అంటూ పవన్ పై మరో మారు విమర్శలు గుప్పించారు. అయితే ప్రకాశ్రాజ్‌పై జనసేన కూడా విరుచుకు పడింది. హిందీ గురించే కాదు ఇతర భాషల గురించి మాట్లాడే అర్హత ప్రకాశ్రాజ్‌కు లేదని విమర్శించారు. అలా అయితే పలు భాషా సినిమాల్లో ఎందుకు నటిస్తున్నారని మండిపడ్డారు. ప్రకాష్ రాజ్.. ఆయనపై గత కొంత కాలం నుంచి తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ఇలా కూడా అమ్ముడవుతారా? అంటూ ఘాటైన విమర్శలు చేస్తున్నారు.

# కాశ్మీర్‌లో లోయలో పడ్డ వాహనం

## ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

**శ్రీనగర్జూలై 12 ఆంధ్రప్రగతి :** ఝ్మ కశ్మీర్ రాష్ట్రం రాంబన్ జిల్లాలో శనివారం ఉదయం వాహనం లోయలో పడింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో యావర్ అహ్మద్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు- సమాచారం. యుక్రల్ పోగల పరిస్తాన్ ప్రాంతంలోని సేనాబాతిలో రోడ్డుపక్కన ఉన్న 600 అడుగుల లోయలో పర్యాటకుల వాహనం పడింది. రెస్క్యూ సిబ్బంది, అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి జీతేంద్ర సింగ్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతులు కుటు-ంబాలకు లక్ష రూపాయలు, గాయపడిన 25 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులు తౌఖర్ అహ్మద్, షకీల్ అహ్మద్, గాయపడిన వారు మహ్మద్ రఫీక్, అబ్దుల్ లతీఫ్, అజాజ్ అహ్మద్‌గా గుర్తించారు. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# అహంకారం తగ్గని వైకాపా నేతలు

## పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

## -మండిపడ్డ ఏపీఎస్ ఆర్టీసీ కొనకళ్ళ నారాయణ

అమరావతి,:

గత ఎన్నికల ఫలితాల్లో జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా చేసినా వైకాపా నేతలకు బుద్ధి రాలేదని

ఏపీఎస్ ఆర్టీసీ కొనకళ్ళ నారాయణ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వం అత్యంత అధిక మెజార్టీతో అధికారాన్ని ఇచ్చారు. మీరు ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తూన్నారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి.. తలలు లేచిపోవాలి.. అని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం.. అని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యన్ని రక్షించేవిధంగా మాట్లాడాలి. కానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంది.. సీఎం చంద్రబాబు సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లో ప్రొత్సహించరు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తు.. అవినీతి మయంగా, ఆరాచకంగా మార్చారు. గతంలో టీడీపీ నాయకులను, కార్యకర్తలపై దాడులు చేసి, హత్యలు చేశారు. అది మీ సంస్కృతి.. ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు. పేర్ని నాని మీద బందరులో ఎన్ని అభియోగాలు ఉన్నాయి.. ఎన్ని నేరాలు చేశావ్.. గోడౌన్ లో రేషన్ బియ్యం ఎక్కడికి పోయాయి. రంగనాయకుల గుడి 10 ఎకరాల స్థలానికి ఏమి సమాధానం చెప్తావ్.. బీచ్ పక్కన ఉన్న గుడిసెలను తగలబెట్టారు.. దానికి ఏమి సమాధానం చెప్తావ్.. దమ్ము ఉంటే అక్కడికి వెళ్లి మాట్లాడాలని అన్నారు. పేర్ని నాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమ్మిన వారి సత్రానికి చెందిన 1000 గజాల స్థలాన్ని అక్రమించుకున్నారు. పేర్ని నాని తండ్రి పేర్ని విష్ణుమూర్తి ఎనాడూ కూడా హింసను ప్రోత్సహించే విధంగా మాట్లాడలేదు. కానీ, నీ ప్రవర్తన ధోరణీ మీ నాయకుడు మెచ్చుకునే విధంగా ఉంది. హింసను ప్రోత్సాహించి.. పరుష పదజాలంతో వేరే పార్టీ వారిని తిడితే మీ నాయకుడికి ఆనందం.. జగన్ రెడ్డి ఓదార్పు యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ ఏ విధమైన అవంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తే.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం యువనాయకులు నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తే అడుగు అడుగునా ఆటంకాలు సృష్టించారు. మేము అధికారంలోకి వస్తే గతంలో కంటే మంచి పాలన సాగిమని చెప్పలే కానీ, బెదిరింపులు మాటలతో ప్రజలను భయబ్రాంతులను గురి చేయడం వల్ల వచ్చే లాభం ఏమి ఉండదని అన్నారు.

# ట్రెండింగ్ పేజీకి వీడ్కోలు పలుకుతున్న యూట్యూబ్!

ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తన ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. 2015లో ప్రారంభమైన ఈ ట్రెండింగ్ పేజీ, వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, మరియు టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు ఒక కేంద్ర స్థానంగా ఉండేది. దాదాపు దశాబ్ద కాలం పాటు వినియోగదారులకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్ కు జూలై 21 నుంచి అధికారికంగా వీడ్కోలు పలకనున్నారు. ఈ నిర్ణయం వినియోగదారుల వీక్షణ అలవాట్లలో వచ్చిన మార్పులు మరియు ప్లాట్‌ఫామ్ యొక్క అభివృద్ధికి అనుగుణంగా తీసుకున్నామని యూట్యూబ్ వెల్లడించింది.యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ ఒకప్పుడు యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో జనాదరణ పొందిన కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్ గా ఉండేది. ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి పొందుపరిచేవారు. అయితే, గత కొన్ని సంవత్సరాలలో వినియోగదారుల అలవాట్లు మారాయి. యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హోమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తున్నాయి, దీంతో ట్రెండింగ్ పేజీ యొక్క అవసరం తగ్గిపోయింది. వినియోగదారులు ఇప్పుడు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, మరియు సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్‌లను కనుగొంటున్నారు.

# సుదూర ప్రాంతాల్లో చౌక దుకాణాలు.

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న డీలర్లు. -పర్యవేక్షణ మరచిన అధికారులు.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జులై 12:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ చౌక దుకాణాలు రేషన్ కార్డుదారులకు సుదూర ప్రాంతాల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు అనారోగ్య పరిస్థితులకు గురైన కార్డుదారులు దూరంగా ఉన్న రేషన్ షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు.

ఎప్పుడు చౌక దుకాణం తేరుస్తారో ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి నెలకొని ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాలకు టైమింగ్ పాటించాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా లెక్కచేయడం లేదని రేషన్ కార్డుదారులు వాపోతున్నారు.

ప్రభుత్వ చౌక దుకాణం ఓపెన్ చేయాల్సిన సమయంలో తాళాలు వేసి



పొంతన లేని సమాధానాలు చెబుతూ ఇతర ప్రాంతాల్లో పట్టణాల్లో. వ్యక్తిగత పనుల్లో సంచరిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

శిరివెళ్ల గ్రామంలోని 1 వ ప్రభుత్వ చౌక దుకాణం కార్డుదారులకు దూరంగా ఉండడంతో అక్కడ ఉన్నటువంటి మహిళలు, అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్న వారు 1వ సెంటర్ కు వెళ్లి సరుకులు తెచ్చుకోవడానికి అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

తీరా సరుకులు తెచ్చుకుందామని షాపు వద్దకు వెళితే అక్కడ షాపు తాళం వేసి ఉండడం దుకాణంలో ఉండాల్సిన వారు ఎక్కడో వ్యక్తిగత వ్యాపారంలో మునిగి తేలుతున్నట్టు కార్డుదారులు పేర్కొన్నారు.

స్థానిక రెవెన్యూ శాఖ మరియు పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణ మరిచిందని కనీసం నామమాత్రపు తనిఖీలైన చేయడం లేదని ప్రభుత్వ చౌక దుకాణాలు సమయ భావం పాటిస్తున్నాయా లేదా అని ఏమాత్రం పట్టించుకోవడంలేదని అసలు పర్యవేక్షణ చేసే బాధ్యత వారికి ఉందా లేదా అన్న సందేహాన్ని రేషన్ కార్డుదారులు వ్యక్తం చేస్తున్నారు.

1 వ ప్రభుత్వ చౌక దుకాణాన్ని రేషన్ కార్డులు అధికంగా ఉన్న ఏరియాకు బదిలీ చేసి కార్డుదారులు తంబు వేసే విధంగా సరుకులు సకాలంలో తెచ్చుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు.


# కే ఈ జయన్న కు ఎమ్మెల్సీ లేదా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ నామినేటెడ్ పోస్ట్ కేటాయించాలి.

## దోను పత్తికొండ తాలూకాలలో ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత ఈయనకే దక్కుతుంది.

**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 12:**

నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన కేయిని చంద్రబాబు నాయుడు గుర్తించాలి.

డోన్ పట్టంలోని ముక్తేశ్వరాలయంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం చైతన్య కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి కేయూ నాగరాజ్ గౌడ్ హాజరయ్యి బీసీ రిజర్వేషన్లలో ఎనలేని పోరాటాలు చేయాలని బీసీ రిజర్వేషన్లను దక్కించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్లో కేవలం 22 శాతమే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని అదేవిధంగా పత్తికొండ తాలూకా డోన్ తాలూకాలు నాలుగు దశాబ్దాలుగా కేఈ కృష్ణమూర్తి



డోన్ నుంచి ఆరుసార్లు పత్తికొండ నుండి కేఈ కృష్ణమూర్తిని కేఈ ప్రభాకర్ ను కేఈ శాంబాబును గెలిపించిన ఘనత కేఈ జయన కి దక్కుతుందని ఎటువంటి నామినేటెడ్ పదవులు పొందకుండా నిస్వార్ధమైన సేవలో తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్న కేఈ జై అన్న ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎమ్మెల్సీ కానీ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ పదవి కానీ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు గౌడ్ డిమాండ్ చేస్తున్నారు నంద్యాల జిల్లాలో ఏడు మంది ఎమ్మెల్యేలు ఇద్దరు మంత్రులు ఒక ఎంపీ అందరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఒక ఎమ్మెల్యే స్థానం కూడా బీసీలకు కేటాయించలేదు నామినేటెడ్ పోస్ట్ కూడా నంద్యాల జిల్లా బీసీలకు కేటాయించలేదు కావున జయన్న గారికి ఎమ్మెల్సీ కానీ కార్పొరేషన్ చైర్మన్ పదవి కానీ ఇచ్చి గౌరవించాలని అలా గౌరవిస్తే నంద్యాల జిల్లాలో బీసీ కులాలకు సామాజిక న్యాయం జరుగుతున్నట్లు అవుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం డోన్ తాలూకా కన్వీనర్ జయ మనోజ్ కుమార్ డోన్ మండల బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ సుబ్బరాయుడు పాపిని మండల బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ ఊటకొండ చిన్న మద్దయ్య బేతంచెర్ల మండల బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ రవికుమార్ ఆల శ్రీరాములు కాల్వ ఓం నారాయణ గోపాల స్వామి మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో జనసేన నేత

## శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత సస్పెన్షన్ -జనసేన నుంచి తొలగిసతూ ఉత్తర్వులు

**శ్రీకాళహస్తి,జూలై 12 ఆంధ్రప్రగతి :**

జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతనుఆ పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్టానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు- జనసేన హై కమాండ్ తెలిపింది. ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది. కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(24) చెన్నైలో దారుణ హత్యకి గురయ్యాడు.



చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు.ఈ కృమంలో జనసన ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేసింది.




## టీ20 ప్రపంచ కప్ టోర్నీకి
# ఇటలీ మొదటిసారిగా అర్హత

టీ20 క్రికెట్ పరిచయం తర్వాత ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణ పొందుతోంది. మూడు గంటల్లోనే మ్యాచ్ ఉత్సాహంగా ముగుస్తుంది. కాబట్టి అనేక యూరోపియన్ దేశాలు క్రికెట్ ఆడేందుకు ఆసక్తిని చూపుతున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత సాధించింది. దీని ద్వారా ఇప్పటివరకు క్రికెట్ వైపు చూడని యూరోపియన్ దేశాలలో ఇటలీ అర్హత సాధించడం ఒక ప్రత్యేకత. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కోసం యూరోపియన్ ప్రాంతీయ క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఇటలీ, నెదర్లాండ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇటలీ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ జట్టు 16.2 ఓవర్లలో ఛేదించింది. దీని ద్వారా నెదర్లాండ్స్ జట్టు టీ20 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది. నెదర్లాండ్స్ జట్టుపై ఇటలీ ఓడినప్పటికీ.. గ్రూప్‌లో 4 మ్యాచ్ లు ఆడిన ఇటలీ 2 విజయాలు, ఒక పరాజయం, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో 5 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా ముందంజ వేసింది.పాయింట్ల పట్టికలో స్కాట్లాండ్ జట్టుతో పోలిస్తే అధిక రన్ రేట్ సాధించిన ఇటలీ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించింది. ఇదిలా ఉండగా.. గత 4 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో స్థానం సంపాదించిన స్కాట్లాండ్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించకుండానే నిష్క్రమించింది. మొత్తం 20 జట్లు 2026 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడనున్నాయి. ప్రస్తుతం వరకు 15 జట్లు అర్హత సాధించాయి. ఇంకా ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ టోర్నమెంట్ నుంచి 3 జట్లు, ఆఫ్రికా క్వాలిఫయర్ ద్వారా రెండు జట్లు ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించనున్నాయి.ఈ నేపథ్యంలో మాజీ ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ ఆటగాడు జో బర్న్స్ ప్రస్తుతం ఇటలీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. గత టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ సమయంలో పాకిస్థాన్ అమెరికా జట్టుతో ఓడిపోయిన నేపథ్యంలో.. ప్రస్తుతం ఇటలీ జట్టు ప్రపంచ కప్ టీ20 టోర్నమెంట్‌లో ఆడనున్నందున పాకిస్తాన్ జట్టు జాగ్రత్తగా ఉండాలని భారత అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

# జో రూట్ ప్రపంచ రికార్డ్
## అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న జో రూట్



టెస్ట్ క్రికెట్ చరిత్రలో కేవలం నలుగురు ఆటగాళ్ళు మాత్రమే 200ం క్యాచ్‌లు తీసుకున్నారు. ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ ఇప్పుడు ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అది కూడా రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి.. నంబర్ వన్‌గా నిలిచాడు.లార్డ్స్ వేదికగా భారత్ తో జరిగిన 3వ టెస్ట్ మ్యాచ్ లో జో రూట్ టీమిండియా బ్యాట్స్ మన్ కరుణ్ నాయర్ ను క్యాచ్ తో పట్టుకున్నాడు. ఈ క్యాచ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఫీల్డర్ గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ పేరిట ఉండేది. 301 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేసిన ద్రవిడ్ మొత్తం 210 క్యాచ్‌లు పట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు జో రూట్ ఈ రికార్డును బద్దలు కొట్టడంలో విజయం సాధించాడు. జో రూట్ ఇప్పటివరకు 156 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 296 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను తీసుకున్న క్యాచ్‌ల సంఖ్య సరిగ్గా 211లి. దీనితో, టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్‌గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ప్రపంచ రికార్డు శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే పేరిట ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 768 ఇన్నింగ్స్‌లలో (టీ20ంటెస్ట్ంవన్డే) ఫీల్డింగ్ చేసిన జయవర్ధనే మొత్తం 440 క్యాచ్‌లు పట్టడం ద్వారా ఈ ప్రపంచ రికార్డును నెలకొల్పాడు.

# కపిల్ దేవ్‌ను దాటేసిన బుమ్రా




లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు.లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది.రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది.





# చనిపోతాడని అనుకోలేదు..
## సిరాజ్ ఎమోషనల్ కామెంట్స్!

%పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ డియోగో జోటా యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయాడని తెలిసి షాక్‌కు గురయ్యానని మహ్మద్ సిరాజ్ అన్నాడు. అతడి మరణం తనను కలచివేసిందని.. తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు టీమిండియా స్టార్ పేసర్ చెప్పాడు. జీవితం ఎవరి అంచనాలకు అందదు అంటూ ఎమోషనల్ అయిపోయాడు సిరాజ్. డియోగో జోటా గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు సిరాజ్. పోర్చుగల్‌తో పాటు లివర్‌పూల్ క్లబ్‌కు ఆడుతూ ఎంతో మంది అభిమానాన్ని చూరగొన్నాడు జోటా. ఇటీవల కారు ప్రమాదంలో అతడు చనిపోయాడు. దీంతో ఫుట్‌బాల్ స్టార్ మృతిపై సిరాజ్ పైవిధంగా స్పందించాడు.'గత మ్యాచ్ సమయంలో డియోగో జోటా మృతి గురించి తెలిసింది. నేను పోర్చుగల్ అభిమానిని. అతడు అదే జట్టుకు ఆడతాడు. జోటా చనిపోయాడనే వార్త తెలిసి చాలా ఎమోషనల్ అయిపోయా. జీవితం మన ఊహలకు అందనిది. ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. మనం ఎవరి కోసం పోరాడుతున్నామో తెలియదు. రేపు ఏం జరుగుతుందో చెప్పలేం. లైఫ్‌కు భరోసానే లేదు. జోటా మరణవార్త తెలిసి షాక్ అయ్యా. అదీ కారు ప్రమాదంలో చనిపోయాడని తెలిసి విస్మయానికి లోనయ్యా. మ్యాచ్‌లో వికెట్ తీయగానే అతడికి అంకితం చేశా' అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.

# రెండో రోజు బంతి మార్పుపై వివాదం..

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ చాలా చర్చనీయాంశంగా మారింది. రెండో రోజు బంతి మార్పుపై పెద్ద వివాదం చెలరేగింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత రూల్స్ ప్రకారం భారత్ కొత్త బంతిని అందుకుంది. అయితే 10 ఓవర్లు పూర్తయ్యేసరికే బంతి ఆకారం దెబ్బతిన్నది. భారత ఆటగాళ్ల ఫిర్యాదులో బంతిని పరిశీలించిన అంపైర్ మరో బాల్‌ను తెప్పించాడు. 10 ఓవర్లు మాత్రమే ఆడిన బాల్ తీసుకొచ్చాడు. అయితే ఈ బంతి పాతదానికి కంటే మరి ఘోరంగా ఉండటంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదే విషయాన్ని అంపైర్‌కు చెప్పే ప్రయత్నం చేయగా.. అతను వినిపించుకోలేదు. దాంతో మరింత అసహనానికి గురైన గిల్.. అంపైర్‌తో గొడవపడ్డాడు. ఇప్పుడు జో రూట్ దీనిపై స్పందించాడు.ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జో రూట్ బంతి మార్పుపై మాట్లాడాడు. టీమిండియా తీరుపై రూట్ ప్రశ్నలు లేవనెత్తాడు. డ్యూక్స్ బంతి మార్పుపై ఇంత చర్చ అవసరం లేదని జో రూట్ అభిప్రాయపడ్డాడు. జో రూట్ మాట్లాడుతూ.. "ఒక వేళ బంతి ఆకారం దెబ్బతింటే దానిని మార్చుకోవాలి. కానీ దీనిపై ఎటువంటి రాద్ధాంతం చేయకూడదు. ఇక్కడ ప్రపంచం అంతమైపోయిందని నేను అనుకోవడం లేదు. ఇది ఆటలో ఒక కొత్త మలుపు తీసుకువస్తుందని నేను భావిస్తున్నాను. మార్పులకు అనుగుణంగా మారే సామర్థ్యం మీకు ఉండాలి. దాని వల్ల స్వింగ్ ఆగిపోయినా లేదా మరింత పెరిగినా సరే రాణించే కెపాసిటీ ఉండాలి." అంటూ జో రూట్ అభిప్రాయపడ్డాడు.లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. జో రూట్ 199 బంతుల్లో 104




పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ క్రమంలో 10 ఫోర్లు కొట్టగలిగాడు. లార్డ్స్‌లో జో రూట్ రికార్డు అద్భుతంగా ఉంది. జో రూట్ మరోసారి అదే తరహా ప్రదర్శన చేశాడు. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ దెబ్బకు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 112.3 ఓవర్లలో 387 పరుగులు చేసింది.భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన చేసింది. రెండో రోజు చివరి నాటికి టీమిండియా ఆటగాళ్లు 43 ఓవర్లు ఆడి 3 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేశారు. కేఎల్ రాహుల్ ప్రస్తుతం 53 పరుగులతో నాటౌట్‌గా ఉండగా.. కరుణ్ నాయర్ 40 పరుగులు చేసి ఔటయ్యాడు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ బ్యాట్ నుంచి పరుగులు రాలేదు. ప్రస్తుతం కేఎల్ రాహుల్‌తో పాటు రిషబ్ పంత్ 19 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత జట్టుకు మూడో రోజు చాలా కీలకం.

# సెంచరీతో చరిత్ర సృష్టించిన కేఎల్ రాహుల్




ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ దుమ్మురేపుతున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రాహుల్.. 176 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో కీలక భాగస్వామ్యాలతో రాహుల్ జట్టును ఆదుకున్నాడు. అయితే సెంచరీ పూర్తయిన వెంటనే షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కరుణ్ నాయర్‌తో కలిసి రెండో వికెట్‌కు 61 పరుగులు జోడించిన రాహుల్.. రిషభ్ పంత్‌తో నాలుగో వికెట్‌కు 141 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.క్రికెట్ పుట్టిల్లు లార్డ్స్‌లో రాహుల్‌కు ఇది రెండో సెంచరీ. దాంతో ఓ అరుదైన రికార్డ్‌ను కేఎల్ రాహుల్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్‌ల్లో లార్డ్స్ వేదికగా రెండు శతకాలు నమోదు చేసిన తొలి ఆసియా ఓపెనర్‌గా నిలిచాడు. ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. రాహుల్ కంటే ముందు టీమిండియా దిగ్గజ క్రికెటర్ వెంగ్‌సర్కార్ లార్డ్స్ వేదికగా మూడు సెంచరీలు బాదాడు. లార్డ్స్ వేదికగా కేఎల్ రాహుల్ తన తొలి శతకాన్ని 2021లో నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో టీమిండియా 151 పరుగుల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలు లార్డ్స్ వేదికగా సెంచరీ అందుకోలేకపోయారు. లార్డ్స్ మైదానంలో భారత్ నుంచి 10 మంది బ్యాటర్లు మాత్రమే సెంచరీలు నమోదు చేసి హానర్ బోర్డులో తమ పేరును లిఖించుకున్నారు.ఓవరాల్‌గా కేఎల్ రాహుల్‌కు ఇది 10వ టెస్ట్ సెంచరీ కాగా.. ఇంగ్లండ్ గడ్డపై నాలుగో టెస్ట్ శతకం. దాంతో ఇంగ్లండ్ గడ్డపై మూడు సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. గ్రేమ్ స్మిత్(5 సెంచరీలు) తర్వాత 2000 నుంచి ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సెంచరీలు బాదిన విదేశీ ఓపెనర్‌గా రికార్డ్ అందుకున్నాడు. రాహుల్ సాధించిన 10 టెస్ట్ సెంచరీల్లో 9 శతకాలు విదేశీ గడ్డపైనే నమోదు చేయడం గమనార్హం. ఇందులో ఇంగ్లండ్ గడ్డపై నాలుగు, దక్షిణాఫ్రికాలో రెండు, ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్‌లలో ఒక్కో సెంచరీలు ఉన్నాయి. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 ఇన్నింగ్స్‌లు ఆడిన రాహుల్ 42, 137,2, 55, 100 పరుగులతో రాణించాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎనర్జిటిక్ స్టార్ పాటకు రాక్ స్టార్ వాయిస్!



సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ గురించి తెలియని వారుండరు. ప్రస్తుతం ఇండియాలో ఉన్న స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో అనిరుధ్ కూడా ఒకరు. చిన్న తనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మ్యూజిక్ డైరెక్టర్ గా తన సత్తా చాటారు అనిరుధ్. తన టాలెంట్ తో వచ్చి అవకాశాలను అందుకుంటూ సినిమా సినిమాకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం అనిరుధ్ చేతిలో ఎన్నో భారీ ప్రాజెక్టులున్నాయి. కింగ్‌డమ్, మ్యాజిక్, కూలీ, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మదరాసీ, జన నాయగన్, ది ప్యారడైజ్, జైలర్2, కింగ్ లాంటి ఎన్నో క్రేజీ సినిమాలకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా బిజీగా ఉంటున్న అనిరుధ్, మరోవైపు సింగర్ గా కూడా పాటలు పాడటం, ఇంకోవైపు మ్యూజిక్ కాన్సర్ట్ లు నిర్వహిస్తూ ఎంతో బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే అనిరుధ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తాను మ్యూజిక్ చేస్తున్న సినిమాలే కాకుండా పక్క మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసే ట్యూన్స్ కు కూడా గాత్రం అందిస్తారని తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ట్యూన్ చేసిన పాటలను పాడి తన గొంతుతో వాటిని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లిన అనిరుధ్ ఇప్పుడు మరో సాంగ్ పాడటానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో అనిరుధ్ ఓ సాంగ్ పాడనున్నట్టు సమాచారం. గత కొన్నాళ్లుగా ఈ సినిమాలో హీరో రామ్ ఓ సాంగ్ ను రాశారని వార్తలు రాగా, ఇప్పుడు పాటను అనిరుధ్ పాడటానికి ఒప్పుకున్నారని అంటున్నారు. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని, ఈ నెలాఖారు నాటికి ఆ స్పెషల్ సాంగ్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే వివేక్- మెర్విన్ మ్యూజిక్ లో పలు పాటలు పాడిన అనిరుధ్ ఇప్పుడు మరోసారి రామ్ సినిమా కోసం పాడనున్నారంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర హీరో పాత్రలో నటించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది.

# సప్తమి తప్పు చేసిందా...!



కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది ముద్దుగుమ్మలు తెలుగు సినిమాల్లో అడుగు పెట్టారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న హీరోయిన్ రష్మిక మందన్న కన్నడ బ్యూటీ అనే విషయం తెల్సిందే. రష్మిక మందన్న మాత్రమే కాకుండా టాలీవుడ్‌లో ఇంకా ఎంతో మంది బెంగళూరు ముద్దుగుమ్మలు ఉన్నారు. తాజాగా కర్ణాటక నుంచి సప్తమి గౌడ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. కాంతర సినిమాతో ఈ అమ్మడికి తెలుగులో ఇప్పటికే గుర్తింపు లభించింది. కాంతార సినిమాతో వచ్చిన పాపులారిటీ కారణంగా తెలుగులో పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. కాంతార సినిమాలో కనిపించిన పాత్ర తరహాలోనే ఆఫర్లు వచ్చాయట. ఎక్కువ శాతం పల్లెటూరు నేపథ్యంలో అమ్మాయిగా, ముక్కు పుడక పెట్టుకుని, లంగా ఓణి ధరించే పాత్రలు రావడంతో వాటిని తిరస్కరించినట్లు చెప్పుకొచ్చింది. కాంతార సినిమా తర్వాత తనకు వచ్చిన ఆఫర్లన్నింటిని చేసి ఉంటే ఇప్పటికే తన సినిమాల సంఖ్య భారీగా పెరిగి ఉండేదని చెప్పుకొచ్చింది. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు చెప్పుకొచ్చిన సప్తమి గౌడ ఇటీవలే నితిన్‌తో కలిసి నటించిన తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి సినిమాల్లో నటించొద్దని అనుకుందో, ఎలాంటి పాత్రలు చేయకూడదని అనుకుందో అదే తరహా పాత్రలో తమ్ముడు సినిమాలో ఈ అమ్మడు కనిపించింది. మోడ్రన్ లుక్‌లో కనిపించాలని ఆశ పడుతున్న సప్తమి గౌడకు ఎక్కువ శాతం పల్లె నేపథ్యం ఉన్న పాత్రలు వస్తున్నాయి. తాను కోరుకుంటున్న పాత్ర కాకుండా మరో పాత్రను ఆఫర్ చేసినా కూడా ఎలా తమ్ముడు సినిమాకు సప్తమి గౌడ ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న పాత్రలను చేయాలని ఆశ పడుతున్న సప్తమి గౌడ ఎలా ఈ పాత్రకు కమిట్ అయిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కాంతార సినిమా విడుదలైన వెంటనే ఈ సినిమాకు ఒప్పుకుందా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు సినిమా దాదాపుగా రెండేళ్ల పాటు మేకింగ్ జరుపుకుంది. కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశ పరిచింది.


# సూపర్ స్టార్ ను ఏడిపించిన బుక్

సూపర్ స్టార్ రజినీకాంత్. ఆయన స్క్రీన్ పై కనిపిస్తే చాలు చూద్దామనుకునే అభిమానులు ఎంతో మంది ఉన్నారు. తన స్టైల్, స్వాగ్ తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను అందుకున్న రజనీకాంత్ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. స్క్రీన్ పై ఆయన తన స్టైల్ లో అలా నడుచుకుంటూ వస్తున్నప్పుడు ఆడియన్స్ నుంచి వచ్చే రెస్పాన్స్ చూస్తే ఆయన క్రేజ్ ఏంటనేది అర్థమవుతుంది. ఏడు పదుల వయసులో కూడా రజినీకాంత్ వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. జైలర్ సినిమా తర్వాత సూపర్ ఫామ్ లోకి వచ్చిన రజినీ ఇప్పుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.కాగా రజినీకాంత్ రీసెంట్ గా ఓ ఈవెంట్ కు హాజరయ్యారు. వెంకటేషన్ రాసిన గొప్ప నవల వేల్పారికి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా దానికి రజినీకాంత్ చీఫ్ గెస్టుగా హాజరై అసలు ఇలాంటి కార్యక్రమానికి 75 ఏళ్ల ఏజ్ లో కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని స్లో మోషన్ లో నడవడం తప్ప బుక్స్ గురించి పెద్దగా తెలియని తనను ఎందుకు పిలిచారా అని షాకయ్యానని అన్నారు. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తాను మాట్లాడిన మాటలు హాట్ టాపిక్ అయిందని, అందుకే ఈసారి ఎంతో ఆచితూచి మాట్లాడతానని పేర్కొన్నారు. ఏం మాట్లాడాలనేది విజ్ఞానం నేర్పితే ఎలా చెప్పాలనేది టాలెంట్ చెప్తుందని, అది ఎంత చెప్పాలనేది స్టేజ్ డిసైడ్ చేస్తుందని, కానీ ఏం చెప్పకూడదనే విషయాన్ని మాత్రం మన అనుభవాలు నేర్పుతాయని రజినీ చెప్పారు. అయినా ఇలాంటి ఈవెంట్లకు కమల్ హాసన్ లేదా శివ కుమార్ అయితే సరిగ్గా సరిపోతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తనకు బుక్స్ చదవాలనే ఇంట్రెస్ట్ రామకృష్ణ ఆశ్రమం వల్ల వచ్చిందని, ఇప్పటివరకు ఎన్నో గొప్ప పుస్తకాలను చదివానని చెప్పిన ఆయన కొందరు రచయితల్ని గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచనలు తననెంతో ప్రభావింత చేశాయని చెప్పిన సూపర్ స్టార్ ఆయన రాసిన ఓ పుస్తకం చదివి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వెల్లడించారు.తన స్నేహితుల సూచన మేరకు తాను వేల్పారి బుక్ చదవడం మొదలుపెట్టి పావు వంతు పూర్తి చేశానని, మిగిలిన పుస్తకం సినిమా నుంచి రిటైర్ అయ్యాక పూర్తి చేయాలనుకుంటున్నట్టు తెలిపారు. అయితే వేల్పారి బుక్ ఆధారంగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఓ సినిమా తీయనున్న విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పగా, ఈ బుక్ ఆధారంగా శంకర్ తీయబోచే ఆ సినిమా కోసం తానెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు రజినీ తెలిపారు.



# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.




# అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా : శంకర్



ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు- తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్- కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దీంతో ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. దీనికోసం కన్నడ హీరో యశ్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు- వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ నిర్మాతలు కూడా ఇందులో భాగం కానున్నట్లు- టాక్ వినిపిస్తోంది.